# 2

# విధేయతకు బైబిల్ ఉదాహరణలు

మనమంతా దేవుని మాటవిని విధేయత చూపాలని ఆయన ఎదురు చూస్తున్నాడు (నిర్గమకాండము 19:5; ద్వితీయోపదేశకాండము 11:27, 28; 13:4; 27:10; మత్తయి 7:21; హెబ్రీయులకు 5:9). దేవుడు అపార్థము చేయబడకుండునట్లు నిశ్చయించుటకు, ఆయన నమ్మకమైన దైవసేవకులను మరియు తీరుగుబాటు చేయు ఇద్దరిని విధేయత మరియు అవిధేయత ఫలితములకు ఉదాహరణలుగా ఇచ్చియున్నాడు. పౌలు ఈలాగు వ్రాసెను, "వారు ఆశించిన ప్రకారము మనము చెడ్డవాటిని ఆశించకుండునట్లు" ఈ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి (1 కొరింథీయులకు 10:6). మరియు "ఈ సంగతులు దృష్టాంతములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను" (1 కొరింథీయులకు 10:11).

పాత నిబంధనలో ఉన్న కొన్ని ఉదాహరణలు చూద్దాము.

## హేబెలు

"అవిధేయత" మరియు "విధేయత" అను పదములు కయీను మరియు హేబెలుకు సంబంధించి ఉపయోగింపబడలేదు, కానీ వారు ఏమి చేసియుండిరో అది అవిధేయత మరియు విధేయతకు సాక్ష్యమైయున్నవి.

> కొంత కాలమైన తరువాత కయీను పొలము పంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను. హేబెలు కూడ తన మందలో తొలుచూలున పుట్టినవాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను. యెహోవా హేబెలును అతనియర్పణను లక్ష్యపెట్టెను; కయీనును అతని అర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు (ఆదికాండము 4:3–5ఎ).

హెబ్రీ పత్రిక హేబెలును గురించి ఈ విధముగా తెలుపుతుంది,

> విశ్వాసమునుబట్టి హేబెలు కయీనుకంటె శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను. దేవుడతని అర్పణలను గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు అతడు ఆ విశ్వాసమునుబట్టి నీతిమంతుడని సాక్ష్యము పొందెను. అతడు మృతినొందియు ఆ విశ్వాసముద్వారా మాటలాడుచున్నాడు (11:4).

హేబెలు యొక్క విధేయత అతని కార్యములలో కన్పించెను. అతడు మందలోని తొలు చూలు పుట్టిన జంతువులలో మరియు క్రొవ్విన వాటిని బలి అర్పణకు తెచ్చెనని చేర్చబడెను. అతడు దేవునియందు విశ్వాసము ద్వారా చేసిన బలి అర్పణను దేవుడు లక్ష్యపెట్టెను. దేవునియందు విశ్వాసముంచుట అంటే ఏమిటో అతడే ఒక ఉదాహరణ. దేవుని మాటను అంగీకరించి మరియు ఆయన ఆజ్ఞాపించినది చేయుట ద్వారా ప్రత్యుత్తరమిచ్చెను.

హేబెలు ఒక జంతువును అర్పించెను, అది ఒక రకమైన అర్పణ, ధర్మశాస్త్రము ఇవ్వబడక ముందు దేవునిచే అధికారపుర్వకంగా ఆమోదింపబడవలసిన అర్పణయది (ఆదికాండము

8:20; 22:9-13; యోబు 42:7-9; నిర్గమకాండము 10:25, 26). ధర్మశాస్త్రము ఇవ్వబడినప్పుడు, మోషే ద్వారా ఇశ్రాయేలీయులు బలి అర్పణలో పిండిని అర్పింపవచ్చును అని తెలియజేసెను (లేవీయకాండము 2:1-16; 5:11-13; 6:14-23; 7:11-14).

ఏ బలి అర్పణ దేవుడు కోరెనో అది వారికి తెలియజేయబడే ఒకే ఒక మార్గమును కయీను, హేబెలులు తెలుసుకొవలసియుండెను. దేవుడు ఏమి కోరెనో అది హేబెలుకు తెలియకపోతే అతడు ఎలా విశ్వాసమునుబట్టి ప్రవర్తించియుండెను? ఇది రోమీయులకు 10:17లో విశదమైనది, "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" అని చెబుతుంది. ఏమి చేయవలెనో దేవుని వాక్యమందు చెప్పిన దానిని విశ్వాసముంచి నడుచుకొనిన వారిని "వీరులని" హెబ్రీయులకు 11లో పిలువబడింది. ఆ జాబితాలలో నోవహు (7 వచనం), అబ్రాహాము (8, 9 వచనాలు) మోషే (24-29 వచనాలు), మరియు ఇతరులుండిరి (2-40 వచనాలు చూడు).

కయీను మరియు హేబెలు మధ్య బేధము, దేవుడు విధేయతలో ఏమి కోరుతున్నాడో ఉదహరించబడింది. వారిరువరు దేవునియందలి విశ్వాసముంచిరి. ఆరాధించాలని నమ్మి, ఆరాధించపూనుకొనిరి, బలి అర్పించాలని బలిని అర్పించిరి. ఎట్లైనా వారి మధ్య ఉన్న వ్యత్యాసం ఒకరు ఎదురు చూచినంత గొప్పవేమీ కాదు.

వారు ఒకే విషయంలో వేరుగా ఉండిరి, దేవుడు కోరినట్టుగా హేబెలు అర్పణను అర్పించెను. ఆ సమయంలో కయీను దేవుడు లక్ష్యపెట్టే అర్పణను అర్పించలేకపోయెను. దేవుడు *ఆరాధనను* మాత్రమే కోరేవాడు కాదు గాని *ఆయనకు ఇష్టమైన రీతిలో* దానిని ఆరాధించవలెనని కూడ కోరుకుంటాడు.

దేవుడు ఆజ్ఞాపించిన ప్రకారము ఒక వ్యక్తి అరాధించునప్పుడు నీతియుక్తమైన ఆరాధన చేస్తాడా? ఆయనను ఆరాధించుటకు ఆయన తెలియజేసిన ప్రకారము ఆరాధనను పరిమితి చేసుకొననప్పుడు ఒకడు పాపము లేదా చెడు చేస్తాడా? దేవుడు కయీను అర్పణలను తిరస్కరించినప్పుడు ఈ విధముగా చెప్పెను, "నీవు సత్క్రియను చేసినయెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును; నీయెడల దానికి వాంఛ కలుగును. నీవు దానిని ఏలుదువు" (ఆదికాండము 4:7; NKJV). కయీను అతని అర్పణను సరిగా అర్పించియుండలేదు, గనుక అతడు పాపము చేసెను.

కయీను హేబెలును చంపిన హేతువును అపొస్తలుడైన యోహాను ఇచ్చెను: "తన [కయీను] క్రియలు చెడ్డవియు తన సహోదరుని క్రియలు నీతిగలవియునైయుండెను గనుకనే గదా?" (1 యోహాను 3:12). దేవుడు కోరిన అర్పణనను అర్పించి నీతిమంతుడైన హేబెలు మంచిగా ప్రవర్తించాడని, దేవుడు ఏమి కోరలేదో దానిని అర్పించినందున తన క్రియలు "చెడ్డ"వని కయీను చూచెను. ఆరాధనలో దేవుడు ఏమి కోరుతున్నాడో దానితో మనం విభేదించినట్లయితే, దేవుని చిత్తమును అనుసరించక, మన యిష్టము చొప్పున నడుచుకొంటిమి గనుక పాపం చేస్తున్నాం.

కయీను వైఖరి మాత్రమే అతని సమస్య అని కొందరంటారు. అతడు తప్పు వైఖరి కల్గి యుండవచ్చును. ఎట్లైనా, దేవుడు రెంటిని, కయీనును, అతని వైఖరిని తిరస్కరించాడు (ఆదికాండము 4:5).

హేబెలు చనిపోయినప్పటికీ, విశ్వాసముతో కూడిన విధేయతకు ఉదాహరణగా అతని

సందేశం మనతో మాట్లాడుతుంది (హెబ్రీయులకు 11:4).

## నోవహు

"విధేయత" అను పదము నోవహుకు సంబంధించి ఉపయోగింపబడలేదు. కానీ అతడు "చేసిన దానినిబట్టి అతడు విధేయుడైయుండెనని కనిపిస్తుంది." "విశ్వాసమునుబట్టి నోవహు అదివరకు చూడని సంగతులను గూర్చి దేవుని చేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై తన యింటివారి రక్షణకొరకు ఒక ఓడను సిద్ధముచేసెను" (హెబ్రీయులకు 11:7ఎ) అని లేఖనములు చెప్పుచున్నవి. "నోవహు అట్లు చేసెను, దేవుడు అతనికాజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను" (ఆదికాండము 6:22).

నోవహు విధేయతకు విశేషమైన ఉదాహరణయై యున్నాడు. దేవుడు బయల్పరచకుండా ఆయన ఓడను నిర్మించియుండుట కాదు, అందువలన దేవుడు ఓడను నిర్మించుటకు నిర్దిష్టమైన సమాచారము యిచ్చియుండెను. దేవుడు ఖచ్చితముగా చేయుటకు ఏమి కోరాడో దానియందు విశ్వసించి మరియు తన సొంత ఆలోచనకు బదులు జాగ్రత్తగా దేవుని బ్లూప్రింట్‌ను అనుసరించెను. మరియు దేవునికి అవసరమైన వస్తువులను ఉపయోగించెను. జల ప్రళయం వస్తుందని నోవహు తెలియనివాడైనను విశ్వాసమునుబట్టి నడువ వలసినవాడైయుండి, రాబోవు జలప్రళయపు దేవుని వాగ్దానము (ప్రకటన) నందు నమ్మికయుంచెను. నోవహు చేసెను, "దవుడు అతనికి ఆజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను" (ఆదికాండము 6:22). అనగా అతడు ఈ విషయమందు ఖచ్చితముగా దేవుని సూచనలను అనుసరించెను (ఆదికాండము 6:14-16):

- చితిసారకపు మ్రాను ఉపయోగించుట.
- అరలు పెట్టుట.
- లోపల వెలుపల కీలు ఉపయోగించుట.
- ఓడను 300 మూరలు పొడవులో (సుమారు 450 అడుగులు) నిర్మించెను.
- 50 మూరల పొడవుతో (సుమారు 75 అడుగులు) చేసెను.
- 30 మూరల పొడవుతో (సుమారు 45 అడుగులు) చేసెను.
- ఓడకు కిటికీని పైనుండి క్రిందికి ఉంచెను.
- ఓడ తలుపు దాని ప్రక్కన చేయుట.

ఇదే గాక ఓడను నివాసముగా చేసి అతని భార్యను, కుమారులను వారి భార్యలను, ఆహారమును, జంతువులను (పవిత్రమైన, అపవిత్రమైన వాటిలో ఖచ్చితమైన సంఖ్య) మరియు జీవముగల ప్రాణులను తీసికొని దేవుడు సూచనలు అనుసరించి విధేయతతో ఓడలో నివాసము చేసెను. ఆయన మనకు ఒక మంచి ఉదాహరణ. ఎందుకనగా, దేవుడు – ఏమి చేయుటకు చెప్పెనో ఖచ్చితముగా అదే చేసెను – ఎక్కువ చేయలేదు మరియు తక్కువ చేయలేదు.

## అబ్రాహాము

అతడు విధేయుడాయెను అనునది అబ్రాహామును గూర్చిన సమాచరం – "అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమునుబట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలు వెళ్ళెను. మరియు ఎక్కడికి వెళ్ళవలెనో అది యెరుగక బయలువెళ్ళెను" (హెబ్రీయులకు 11:8).

అబ్రాహాము దేవుని వాక్యమును నమ్మి, అంగీకరించి తన స్వదేశమును విడిచి వెళ్ళుటద్వారా దేవునికి విధేయుడాయెను. తన స్వదేశమును, బంధువులను విడిచి తెలియని దూర దేశమునకు వెళ్ళుటయే అని ఎరిగియూ దేవునికి విధేయుడయ్యాడు.

వ్యక్తిగత లాభనష్టాలకు బదులుగా అబ్రాహాము వెళ్ళెను, ఎక్కడికి వెళ్ళవలెనో తెలియకనే వెళ్ళెను కాని, ఎందుకో తెలుసు – అందువలన అతనిని గొప్ప జనముగా చేయుదును అనే వాగ్దానమును పొందెను. మరియు భూమి మీద ఉన్న వంశములన్నియు ఆయన ద్వారా ఆశీర్వదించబడును. దేవుని మార్గదర్శకత్వమును అనుసరించి ఎక్కడికి వెళ్ళవెలనో వెళ్లేకొలది దేవుని నుండి నేర్చుకుంటూ అనుసరించెను.

యాకోబు అబ్రాహామును ఒక ఉదాహరణగా సూచించెను: "మన పితరుడైన అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును, బలిపీఠముమీద అర్పించినప్పుడు అతడు క్రియలవలన నీతిమంతుడని తీర్పు పొందలేదా? విశ్వాసము అతని క్రియలతో కూడి కార్యసిద్ధి కలుగజేసెననియు క్రియలుమూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమైనదనియు గ్రహించుచున్నాము" (యాకోబు 2:21, 22). విశ్వాసమునుబట్టి అబ్రాహాము అతని కుమారుడైన ఇస్సాకును బలి అర్పించుటకు అంగీకరించెను (హెబ్రీయులకు 11:17). అతని విశ్వాసము మరియు క్రియలద్వారా వీటిని చేసెను:

- అతడు చేసెను (ఆదికాండము 22:3).
- దేవుడు ఆజ్ఞాపించినట్లు, ఇష్మాయేలు కాక, ఇస్సాకును తీసుకొని వెళ్ళెను (ఆదికాండము 22:2, 3).
- అతడు మోరియా దేశమునకు వెళ్ళెను (ఆదికాండము 22:2).
- దేవుడు ఎన్నుకొన్న ఒక పర్వత ప్రదేశమునకు వెళ్ళెను (ఆదికాండము 22:2, 4).
- అతడు దహనబలికి కట్టెలు తీసుకెళ్ళెను (ఆదికాండము 22:2, 3).
- అతడు నిప్పును తీసుకొనెను (ఆదికాండము 22:6).
- అర్పించుటకు అతడు కత్తిని తీసుకొనెను (ఆదికాండము 22:6).
- అతడు అర్పణకు గొఱ్ఱె పిల్లను తీసుకువెళ్ళ లేదు (ఆదికాండము 22:7).
- అతడు బలి బలిపీఠమును కట్టెను (ఆదికాండము 22:9).
- దేవుని ఆజ్ఞలను మనస్సున ఉంచుకొనినవాడై ఇస్సాకును బంధించి, బలిపీఠము పై గల కట్టెల పై ఉంచెను (ఆదికాండము 22:9).
- ఇస్సాకును వధించి బలి ఇచ్చుటకు అతడు చెయ్యి చాపెను (ఆదికాండము 22:10).

యెహోవా దూత అబ్రాహాముతో ఎందుకు అతని సంతానము ద్వారా భూలోక జనములన్నియు ఆశీర్వదించబడునని చెప్పెను [క్రీస్తు; గలతీయులకు 3:16]: “నీవు నా మాట విన్నావు” (ఆదికాండము 22:18బి). దేవునికి కావలసినదంతా అబ్రాహాము చేసెను. దేవుని ఆజ్ఞలు ప్రత్యేక అవశ్యకములను మరియు అదే మాదిరిగా గూడార్థములను కల్గియున్నవి. అబ్రాహాము దేవుని ఆజ్ఞలకు లోబడుటకు అతనికి ఖచ్చితముగా చెప్పబడిన సంగతులు అవసరము:

- ఇస్సాకు – బలి అర్పణకు గురియాయెను (ఆదికాండము 22:2).
- అర్పించుటకు ఒక ప్రదేశము లేదా ప్రాంతము – మోరీయాలోని పర్వతము (ఆదికాండము 22:2).
- ఎవరో ఒకరు బలి అర్పించవలసియుండెను – అబ్రాహాము (ఆదికాండము 22:2).
- దహనబలి అర్పణ చేయుచున్నాడు – మరియు బలి అర్పించుటకు అంగీకరించెను.

దేవుడు ప్రత్యక్షంగా తెలియజేయని కొన్ని సంగతులు కూడ అబ్రాహాము చేయవలసియున్నవి, అవి పరోక్షంగా సూచించబడ్డాయి. ఆజ్ఞను జరిగించుటకు వాటిని చేయవలసియున్నది:

- ప్రయాణ మార్గము – నడచి లేదా గాడిదమీద (ఆదికాండము 22:3).
- దహించుటకు కట్టెలు (ఆదికాండము 22:3).
- బలి అర్పిణ దహించుటకు అగ్ని (ఆదికాండము 22:6).
- ఒక కత్తి లేదా ఏదైనా బలి అర్పణను వధించుటకు (ఆదికాండము 22:6).
- బలిగా అర్పణయగువారి స్వీయ అంగీకారము.

ఎలా, విశ్వాసము ద్వారా, మనము దేవునికి, విధేయత చూపించాలో, ఆయనకు ఏది అవసరమో, ప్రతిదీ మనకు అర్థము కాకపోయిన్పటికి అందు ఇమిడియున్నవన్నియు చేయుటకు అబ్రాహాము ఒక ఉదాహరణయై ఉన్నాడు.

## యెరికోలో యెహోషువా

తదుపరి ఇశ్రాయేలీయుల చరిత్రలో, దేవుడు యెహోషువాకు, ఎరికో పట్టణమును ఎలా జయించాలో ఉపదేశించాడు (యెహోషువ 6:3–5). యుద్ధ సన్నద్ధులైనవారు పట్టణమును ఆవరించి ప్రతి దినము యొకమారు దాని చుట్టు ఆరు దినములు తిరుగవలెను అలాగు (3 వచనం). ఏడుగురు యాజకులు పొట్టేలు కొమ్ము బూరలను పట్టుకొని ముందుగా నడువ వలెను (4 వచనం). ఏడవ దినమున మీరు ఏడుమారులు పట్టణము చుట్టు తిరుగవలెను (4 వచనం). ఆ పట్టణము చుట్టూ చివరసారి తిరుగునప్పుడు బూరల ధ్వని వినునప్పుడు సైనికులు (ఆర్భాటముగా) కేకలు వేయవలెను. అప్పుడు ప్రాకారములు కూలును అని దేవుడు చెప్పెను (5 వచనం).

యెహోషువా మరియు ప్రజలు దేవునియందు విశ్వాసముంచి ఆయన చెప్పిన ప్రకారము చేసిరి (యెహోషువా 6:8-20). "విశ్వాసమును బట్టి యేడు దినములవరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికో గోడలు కూలెను" (హెబ్రీయులకు 11:30). వారి విశ్వాసము దేవునియందు ఉంచబడినది, మరియు విశ్వాసము దేవునికి విధేయులకుటకు వారిని ప్రేరేపించెను. దేవుని ప్రణాళిక ఫలభరితముగా ఉంటుందని *తెలుసుకొనుటకు* ఏ ఇతర మార్గము లేదు, వారు దేవుని మాటను అంగీకరించిరి, దానిని నమ్మిరి. దాని ప్రకారము ప్రవర్తించిరి.

## రాహాబు

రాహాబు ఇశ్రాయేలు వేగులవారు యెరికో పట్టణమునుండి తప్పించుకొనుటకు వారికి ఉపకారము చేసెను. దానికి ప్రతిగా వేగులవారు, యెరికో పట్టణము ఆమెను ఆమె కుటుంబమును బ్రతుకనిచ్చి రక్షింపవలెనని ఆమె వేడుకొనెను. నీవు మా మాటకు విధేయత చూపినట్టయితే నీవు బ్రతుకుదువని ఆ వేగులవారు ఆమెతో చెప్పిరి (యెహోషువ 2:17-20). వేగులవారు దింపబడిన కిటికీకి ఎర్రని దారము (తొగరు దారము) కట్టుమని ఆమెకు ఆజ్ఞాపించిరి. అప్పుడు ఆమె వారి బంధువులను ఇంటిలోనికి చేర్చుకొనియుండెను. ఆ ప్రణాళికను (అ ప్లాన్) ఆమె ఇతరులకు వెల్లడి చేయలేదు.

ఆమెకు ఆజ్ఞాపించిన ప్రకారం ఆమె చెసెను గనుక ఆమె మరియు ఆమె కుటుంబము, యెరికో నాశనము చేయబడినప్పుడు రక్షింపబడిరి (యెహోషువ 6:22, 23).

## ఒక గ్రుడ్డి మనుష్యుడు

విధేయతకు మరొక ఉదాహరణ యోహాను 9:1లో ఉన్న పుట్టుకతో గ్రుడ్డివాడైన మనుష్యుడు. యేసు ఆ మనుష్యుని చూచినప్పుడు, ఆయన నేల మీద ఉమ్మివేసి బురదచేసి అతని కళ్ళకు రాసెను. అప్పుడు అతనితో ఇట్లనెను " 'సిలోయము కోనేటికి వెళ్లి కడుగుకొనుమని' చెప్పెను (పంపెను అని భాషాంతరము చేయబడెను). వాడు వెళ్ళి కడుగుకొని చూపుగలవాడై వచ్చెను" (యోహాను 9:7).

ఈ విషయములో విధేయత అనగా యేసు ఉపదేశమును అనుసరించుట. గ్రుడ్డి వాడైన మనుష్యుడు యేసు మాటలయందు విశ్వసించెను మరియు ఆ మాటలకు విధేయుడయ్యెను. ఎక్కడికి వెళ్ళవలనో, అక్కడికి వెళ్ళినప్పుడు ఏమి చేయవలెనో, ఎందుకు కడుగుకొనవలెనో అతనికి తెలుసు అతడు విధేయుడై చూపు పొందెను.

"నీవు ముఖము మీద ఉన్న మట్టిని తుడిచి వేసుకొని, తరువాత కడుగుకొనుమని" లేదా "నీవు కడుగుకొనునప్పుడు సబ్బు ఉపయోగింపకూడదని" యేసు చెప్పియుండలేదు. "సిలోయము కోనేటికి గాక వేరొక కోనేరుకు నీవు వెళ్లకూడదని" లేదా "మట్టిని ఎవరో ఒకరిచేత కడిగించుకో కూడదని" ఆయన ప్రత్యేకించి చెప్పియుండలేదు.

అతడు ఏమి చేయవలెనో అది మాత్రమే చెప్పెను. ఏమి చేయకూడదో చెప్పలేదు. దేవునికి మన సేవంతటిలో ఇదే నిజము. ఆయన ఏమి కోరుతున్నాడో అది తెలియజేసెను. అందువలన ఇతర చేయగల కార్యములన్నిటిని చెప్పుటను తొలగించుచున్నాడు. ఆయన ఏమి చెప్పెనో అది చేయుటలో దేవునికి విధేయత యిమిడియుంటుంది. అలా చేయనియెడల

దేవుని అధికారము లేకుండ చేసినట్లౌతుంది.

## అవిధేయత పర్యావసానములు

అవిధేయత ఉదాహరణలు కూడ మనకు బైబిలు యిస్తుంది. అవిధేయత తీవ్రమైన పర్యావసానములను కల్గియుంటుంది. సౌలు రాజు అవిధేయతకు ఒక దుఃఖకరమైన ఉదాహరణయై ఉన్నాడు.

సౌలు యొక్క రెండు అతిక్రమములు లేఖనములో దాఖలు చేయబడినవి. మొదటిది, యాజకుడు మాత్రమే అర్పింపవలసిన అర్పణను అతడు అర్పించినట్లు మనకు తెల్పబడింది. సమూయేలు కొరకు సౌలు ఏడు దినములు వేచియుండెను, కాని ప్రవక్త అతని యొద్దకు నిర్ణీత కాలములో రాలేదు. జనులు తనయొద్దనుండి చెదరిపోవుట ప్రారంభమైనప్పుడు, తన యుక్తికి సరియైన కార్యము చేసినట్లు కనబడుతుంది: అతడు దేవునికి బలి అర్పించెను. ఎంతైనను యాజకుడుకానందువల్ల, ఆ బలి అర్పించే హక్కు అతనికి లేదు. అతడు దహనబలి అర్పించి చాలించిన వెంటనే సమూయేలు వచ్చెను. సౌలుతో యిట్లనెను, "నీ దేవుడైన **యెహోవా** నీకిచ్చిన ఆజ్ఞను గైకొనక నీవు అవివేకపు పని చేసితివి ..." (1 సమూయేలు 13:13).

అధికారము మరియు యాజకుని స్థానమును ఆక్రమించుట మొదటి పాపమైయుండెను. అర్పణలు అర్పింపవలసిన యాజకులు అహరోను సంతతియై యుండవలెను (నిర్గమకాండము 28:1, 4; 29:44; 30:30; లేవీయకాండము 1:8, 11; 2:2). బలులు అర్పించుటకు దేవుడు లేవీయులను ఎన్నిక చేసుకొనియున్నందున, సౌలు (బెన్యామీను సంతతి) బలి అర్పించుటకు అధికారము లేదు.

సౌలు తన కార్యములు సరియైనవని తలంచెను. బలులు అర్పించుటకు ఆసక్తి లేక *కాదు,* దేవునియందు విశ్వాసములేక కాదు లేదా ఆరాధించుట తప్పు కాదు గాని, దానికంటె ఆ సమయమందు ఆయన చేసిన కార్యములు శ్రేష్ఠమైనవని తలంచి చేయడమే తప్పు. అలాగు చేయుటలో దేవుని ఆజ్ఞకు అవిధేయుడయ్యెను. *అతడు* అర్పించునది సరియే, కాని అతడు బలి అర్పింపవలసిన వ్యక్తికాదు. అతడు దేవుని అనుమతి లేకుండ ప్రవర్తించెను.

రెండవ పాపము సమానమైన తీవ్రతగలదే. అమాలేకీయులను బొత్తిగా నాశనము చేయవలెనని, వారినిగాని, వారి జంతువులను గాని వేటినీ బ్రతుక విడిచి పెట్టకూడదని సౌలుకు తెలుపబడెను. సౌలు సైన్యము (జనులు) విజయము పొందియుండవచ్చునుగాని, అతడు, అతనితో ఉన్నవారు అగగుతోపాటు, గొఱ్ఱెలను, ఎడ్లను, గొఱ్ఱె పిల్లలను మరియు ప్రతిదానిలో మంచివాటిని ఉండనిచ్చిరి (1 సమూయేలు 15:1–9). దేవునికి అర్పించు బలిలో వాటిని వధించవలెనని అతడు ఆలోచన చేసెను.

సమూయేలు వచ్చినప్పుడు, "**యెహోవా** ఆజ్ఞను నేను నెరవేర్చితిని" – అని సౌలు సమూయేలుతో అనెను. సమూయేలు – "అలాగైతే నాకు వినబడుచున్న గొఱ్ఱెల అరుపులును ఎడ్లరంకెలును ఎక్కడివి?" అని అడిగెను. ప్రజల కోరిక మేరకు దేవునికి వారు బలియిచ్చుటకు వాటిలో మంచివాటిని ఉండనిచ్చిరి అని సౌలు చెప్పెను.

సమూయేలు జవాబు విధేయతపట్ల దేవుని వైఖరిని తెలియజేస్తుంది:

> తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు

> దహనబలులను, బలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము. తిరుగుబాటు చేయుట సోదెచెప్పుటయను పాపముతో సమానము; మూర్ఖతను అగపరచుట మాయావిగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము. యెహోవా ఆజ్ఞను నీవు విసర్జింతివి గనుక నీవు రాజుగా ఉండకుండ ఆయన నిన్ను విసర్జించెననగా (1 సమూయేలు 15:22, 23).

సౌలు తప్పు ఒప్పుకొనుట సరియైనది. "సౌలు జనులకు జడిసి వారి మాట వినినందున నేను యెహోవా ఆజ్ఞను నీ మాటలను మీరి పాపము తెచ్చుకొంటిని" (1 సమూయేలు 15:24) అని చెప్పాడు. అతని అవిధేయతవలన, అతని రాజ్యమును అతనినుండి తీసివేసెను (1 సమూయేలు 28:17, 18).

సౌలు ఏమి చేయాలో దేవుడు స్పష్టముగా సౌలుకు చెప్పెను – మరియు సౌలు అర్ధము చేసికొనియుండెను. సౌలు అతని ప్రజలు "మంచి" ఉద్దేశము కల్గియున్నారు. బలితో దేవుని ఆరాధించాలని వారి కాంక్షయై ఉండెను – దేవుడు కోరిన బలి అర్పించుటకు యిష్టపడిరి. శ్రేష్ఠమైన మందలోనుండి, మిగిలిన గుంపులను వారు బొత్తిగా నాశనము చేయవలసియుండెను. శ్రేష్ఠమైన దోపుడు బలి అర్పించుటవలన దేవుడు ఆనందిస్తాడని నిశ్చయముగా వారు తలంచిరి. శ్రేష్ఠమైన వాటిని వారి స్వలాభం కోసం ఉంచుకోవడం లేదు. మానవ యుక్తినిబట్టి వారు తెలివైన నిర్ణయము చేస్తున్నారని విశ్వసించారు.

ఏదేమైనప్పటికి, దేవుని ప్రతివాదము వారి మానవ తలంపులను త్వరగా ప్రక్కన పెట్టింది. దేవుని ఆరాధనలో మనము ఖచ్చితమైన ప్రాధాన్యతలు కల్గియుండాలని ఈ సంఘటన మనకు ఉదహరిస్తుంది. *మొదటిగా మన ఆలోచన వినయముగా ఉండాలి.* దేవుడు ఎదురు చూచేదానికి మనము వినయముతో పూజించాలి.